# బాధితులకు అండగా ఉండాలి

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకులు కెంగర్ల మల్లయ్య



స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ అక్టోబర్ 17: ఆర్జీ-2 ఏరియాలోని గతంలో 8ఏ గని ప్రమాద బాధితులను యాజమాన్యం ఆదుకోవాలని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. 8ఏ గనిలో నిర్వహించి 20వ సంతాప సభలో ఆయన అమరుల స్థూపానికి పూలమాలలు వేసి మంగళవారం నివాళులర్పించారు. ప్రకృతి విరుద్ధ స్థలాల్లో పని చేస్తూ మృత్యువుతో పోరాడుతూ దినదిన గండంగా గడుపుతున్న కార్మికలపై యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకతపై ఉన్న శ్రద్ధ గని కార్మికులు, వారి రక్షణపై ఏ మాత్రం చూపలేదని మండిపడ్డారు. సంస్థలో పని చేస్తూ మృతి చెందిన కార్మికుల త్యాగాలను అధికారులు విస్మరించడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. గని ప్రమాదంలో 10మంది కార్మికులు మృతి చెందడంపై నాడు అనేక పోరాటాలు చేసి కోర్టు ఆఫ్ ఎంక్వయిరీ వేయించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందులో అధికారుల తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని తేలినప్పటికీ, ఏ ఒక్క అధికారిపై చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, కొంగర రవీందర్, కొత్త సత్యనారాయణ రెడ్డి, బేతి చంద్రయ్య, ఆకుల రాజయ్య, కర్క శ్రీనివాస్ రెడ్డి, నాచగోని దశరథంగౌడ్, వివిధ యూనియన్ నాయకులు ఎల్. ప్రకాశ్, రాజారత్నం, ఉల్లి మొగిలి, దావు రమేశ్, వడ్డేపల్లి కుమారస్వామి, మార్కండేయ, లక్ష్మణ్ రావు, గుండేటీ రాజేశ్, చక్రపాణి, మామిడి తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టేబుల్ టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న మందమర్రి జీఎం మనోహర్

# కోలిండియా స్థాయిలో రాణించాలి

- మందమర్రి జీఎం మనోహర్

మందమర్రి, అక్టోబర్ 17: క్రీడాకారులు తాము ఎంచుకున్న క్రీడల్లో పట్టు సాధించి కోలిండియా స్థాయిలో సింగరేణి కీర్తిని చాటాలని మందమర్రి ఏరియా జీఎం ఏ.మనోహర్ అన్నారు. డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 59వ క్రీడా పోటీల్లో భాగంగా పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో షటిల్ బ్యాడ్మింటన్, సింగరేణి పాఠశాల ఆవరణలో టేబుల్ టెన్నీస్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడలతో శారీరకదారుఢ్యం, మానసికోల్లాసం కలగడంతో పాటు స్నేహభావం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఏరియా స్థాయి పోటీల్లో పాల్గొంటున్న క్రీడా కారులు సింగరేణి స్థాయిలో రాణించి కోలిండియా పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. అక్కడ కూడా సత్తా చాటి ఏరియాకు గుర్తింపు తేవాలన్నారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, సమన్వయ కర్త ఏ రవికుమార్, జనరల్ కెప్టెన్ చిన్నయ్య, మురహరి, చంద్రకుమార్, పిల్లి వెంకటేశ్వర్లు, గ్రౌండ్ ఇన్‌చార్జి నస్పూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో సామూహిక హోమం

కాళేశ్వరం, అక్టోబర్ 17 : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం సామూహిక నవగ్రహ నక్షత్ర శాంతి, దుర్గా హోమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి సుమారు 250 మంది భక్తులకు ఆలయ అధికారులు హోమశాలను, సామగ్రిని ఏర్పాటు చేశారు. భక్తులందరూ కలిసి నక్షత్ర హోమం నిర్వహించి అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఈవో మహేశ్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ధర్మకర్తలు అడప సమ్మయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై దివ్యాంగులకు అవగాహన

కృష్ణకాలనీ, అక్టోబర్ 17 : హైదరాబాద్‌లోని బేగంపేట్‌లో పోస్టల్ బ్యాలెట్‌పై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని దివ్యాంగులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన నీలాంబరం మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్‌లో ఓటు ఏ విధంగా వేయాలో అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో లాసాని నర్సింగరావు, పోగు రవీందర్, మేరుగు చంద్రమౌళి, గూట్ల ప్రభాకర్, గంజి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే కొనసాగించాలి

- సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్ సవరణలు తొలగించాలి
- సింగరేణి 11 ఏరియాల సివిల్ కాంట్రాక్టర్ల తీర్మానం



మాట్లాడుతున్న కాంట్రాక్టర్లు

రామగిరి, అక్టోబర్ 17: సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ మాన్యువల్-2023లో యాజమాన్యం ఇటీవల చేసిన సవరణలను తొలగించి పాత పద్ధతిలోనే కొనసాగించాలని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్లు తీర్మానించారు. ఈ మేరకు ఆర్జీ-3 ఏరియా సెంటినరీకాలనీలోని ఫంక్షన్ హాల్‌లో మంగళవారం సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలకు చెందిన సివిల్ కాంట్రాక్టర్లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా ఏరియాల అధ్యక్షులు మాట్లాడారు. యాజమాన్యం కొత్తగా చేసిన సవరణలు కాంట్రాక్టర్లకు నష్టదాయకంగా ఉన్నాయనీ, కొన్నేండ్లుగా సంస్థను నమ్ముకొని కాంట్రాక్టర్లుగా కొనసాగుతూ జీవనోపాధి పొందుతున్నామనీ, సంస్థ అప్పగించిన ఏ పనులైనా సమర్థవంతంగా పూర్తి చేస్తూ సహకరిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఈ సంవత్సరం యాజమాన్యం కొత్తగా తీసుకవచ్చిన సవరణలను వెంటనే తొలగించి పాత పద్ధతినే పునరుద్ధరించేంత వరకు సివిల్ కాంట్రాక్టర్లు ఎవరూ టెండర్లలో పాల్గొనవద్దని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఛలో కొత్తగూడెంకు ఆయా డివిజన్ల నుంచి 101 మంది ప్రతినిధులతో వెళ్లి కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి యాజమాన్యానికి తమ సమస్యలను విన్నవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కనుకుల మొండయ్య, ముఖ్య సలహాదారు పీటీ స్వామి, ఆర్జీ-3 అధ్యక్షులు రాంచందర్, తొట్ల తిరుపతి యాదవ్, ఆర్జీ-2 అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మల్లయ్య, ఆర్జీ-1 ఉపాధ్యక్షులు సదానందం, నరేందర్, శ్రీరాంపూర్ అధ్యక్షుడు పీ.సంపత్‌కుమార్, రాంరెడ్డి, గోలేటి అధ్యక్షులు గోపీరెడ్డితో పాటు సివిల్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



చిన్నారులతో మాట్లాడుతున్న ఎంపీవో ప్రసాద్

## నాణ్యమైన ఆహారం అందించాలి

మహదేవపూర్, అక్టోబర్ 17 : అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీవో ప్రసాద్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. చిన్నారులతో మాట్లాడారు. విద్యార్థులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ ఎర్రవెల్లి నరసింగారావు, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్, సిబ్బంది ఉన్నారు.

## జీపీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

మహదేవపూర్, అక్టోబర్ 17 : జీపీ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత పంచాయతీ కార్యదర్శి సృజన్‌ను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పెద్దంపేటను ఆకస్మిక తనిఖీ చేశారు. జీపీలోని పలు రిజిస్టర్లను, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డులను పరిశీలించారు. పారిశుధ్యంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న వైద్య సిబ్బంది

## పీహెచ్‌సీలో బతుకమ్మ వేడుకలు

మహాముత్తారం, అక్టోబర్ 17 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బంది బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్య సిబ్బంది తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు తదతరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల మరణాలు బాధిస్తున్నాయి

- బాధిత కుటుంబాలను ఆదుకుంటా
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



రామ్మూర్తి పాడె మోస్తున్న మంత్రి దయాకర్‌రావు

రాయపర్తి, అక్టోబర్ 17 : తనకు రాజకీయం గా ఆయువు పట్టుగా ఉంటున్న రాయపర్తి మండలంలో ఇటీవలి కాలంలో పలు కారణాలతో నేత లు, కార్యకర్తలు, తన అభిమానులు మృత్యువాత పడుతున్నారని, వారి మరణ వార్తలు తన హృదయాన్ని తీవ్రంగా కలచి వేస్తున్నాయని రాష్ట్ర పం చాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖామాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త, గ్రామ వార్డు మాజీ సభ్యుడు కోల రామ్మూర్తిగౌడ్ తీవ్ర అనారోగ్య సమస్యతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి ఎర్రబెల్లి మృతుడి నివాసానికి చేరుకుని రామ్మూర్తి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులార్పించారు. అంతిమ యాత్రలో పాడె మోశారు. మృతుడి తండ్రి, కుమారుడు, కుటుంబ సభ్యులను ఓదార్చే క్రమంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తన 40ఏళ్ల రాజకీయ జీవితంలో రా యపర్తి మండలానికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. పార్టీ సీనియర్ కార్యకర్తగా, క్రమశిక్షణ కలిగిన రామ్మూర్తి అకా ల మరణం కుటుంబంతోపాటు గ్రామానికి, బీఆర్‌ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వెంట గ్రామ సర్పంచ్ నలమాస సారయ్య, బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు గూబ అశోక్‌కుమార్, పయ్యావుల కొమురుమల్లు, దీకొండ సంపత్, బొమ్మెర అశోక్‌కుమార్ పాల్గొన్నారు.